రుణమాఫీపై ఫిర్యాదుల వెల్లువ

అమ్మపాలెం రైతు వేదికలో రుణమాఫీపై ఫిర్యాదులు అందజేస్తున్న రైతులు

పెద్దవంగర : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య

డోర్నకల్, ఆగస్టు 23 : చిల్కోడు, గొల్లచర్ల, వెన్నారం, మన్నెగూడెం కస్టర్ల పరిధిలోని రైతులు శుక్రవారం అమ్మ పాలెం రైతు వేదికలో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ రైతులు తమ రుణమాఫీ పై ఫిర్యాదు చేశారు. కొంత మంది రైతు లకు తక్కువ అప్పు ఉన్న కూడా రుణ మాఫీ కాలేదు.రుణ మాఫీ కాని రైతులు నుంచి పట్టాదారు పాసు పుస్తకం, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ పుస్తకం జీరాక్స్ దరఖాస్తు పత్రంతో కలిపి తీసుకున్నారు.అమ్మ పాలెం నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ 186 మంది రైతులు రుణమాఫీ పై ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు రుణమాఫీ చేయాలని కోరుతున్నారు.

రుణమాఫీపై రైతులకు కొర్రీలెందుకు ?

ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యం..

పెద్దవంగర : రుణమాఫీపై రైతులకు కొర్రీలు పెట్టడం సరి కాదని..ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కొంత మంది కాంగ్రెస్ నాయకులు రాజ కీయ లబ్ధి కోసం రుణమాఫీపై మాట్లాడడం సిగ్గుచేట న్నారు. పోచంపల్లి, గంట్లకుంట్ల రైతుల కోసం ఎస్డీఎఫ్ నిధులతో ఎస్సారెస్పీ మెయిన్ కెనాల్ ద్వారా నీరందించిన ఘనత మాజీ మంత్రి దయాకర్‌రావుదన్నారు. రూ.35 లక్షలతో ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్ పైపులైన్లు ఇప్పించి చెరు వులు, కుంటలు నింపి రైతులను ఆదుకున్నారన్నారు. కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు యాదగిరిరావు, నాయకులు సుధీర్‌కుమార్, సంజయ్, వెంకన్న, సమ్మయ్య, వెంకట్రామయ్య, రఘు, మండల యూత్ అధ్యక్షుడు హరీశ్, మాజీ సర్పంచ్‌లు భాస్కర్, బాలూనా యక్, రాజేందర్‌నాయక్, పార్టీ గ్రామ అధ్యక్షుడు వీరన్న, సోమయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు భిక్షపతి తదిత రులు పాల్గొన్నారు.

మా తండాలో చాలా మందికి రుణమాఫీ కాలేదు..

డోర్నకల్ : మా రాము తండాలో చాలా మంది చిన్నకారు, సన్నకారు రైతులకు కూడా రుణమాఫీ రాలేదు. నాకు రూ. 59,000 అప్పు ఉన్నా రుణమాఫీ కాలేదు. బ్యాంకులు, వ్యవ సాయ కార్యాలయం చుట్టూ తిరిగినా రుణమాఫీ కాలేదని అధికారులు చెబుతున్నారు. కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్స్‌లో కూడా ఫిర్యాదు చేశా. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రుణ మాఫీ చేయలేక, రైతులను షరతులతో ఇబ్బంది పెట్టి రుణమాఫీ జరగకుండా చేస్తున్నది. మళ్లీ రుణమాఫీ వస్తుందో లేదో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి.

బానోత్ హతీరాం, రాముతండా

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఓఆర్ చట్టం కమిటీ సభ్యుడు సునీల్

రైతుల కోసమే ఆర్ఓఆర్ చట్టం

■ తప్పుల సవరణకు అవకాశం ■ ఆర్ఓఆర్ సభ్యుడు సునీల్

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 23 : రైతుల సౌకర్యం కోసమే ఆర్ఓఆర్ చట్టాన్ని ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఆ కమిటీ సభ్యుడు సునీల్ అన్నారు. శుక్ర వారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు, స్థానిక ఎమ్మె ల్యేతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఓఆర్ చట్టంపై ప్రజలు, రైతులు, సీనియర్ అధికారుల అభిప్రాయాలను సేక రిస్తామన్నారు. గతంలో జరిగిన తప్పులను సరిచేసుకునేలా ఈ చట్టం అవకాశం కల్పిస్తుందన్నారు. ప్రతి గ్రామానికి సంబంధించిన హక్కుల జాబితాను సిద్ధం చేయడం, భూమి కొనుగోలు తదితర అంశాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. పలు సమస్యల పైన రాష్ట్ర స్థాయి అధికా రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో 80 శాతం ఉన్న భూ సమస్యల పరి ష్కారానికి ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వ భూములను రక్షించాలన్నారు. రైతుల సంక్షేమ కోసమే ప్రభుత్వం పని చేస్తుంద న్నారు. రైతులు, ప్రజాసంఘాల నాయకులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

సీఎంసీ స్థల పరిరక్షణకు కృషి చేయాలి

బయ్యారం, ఆగస్టు 23: గ్రామానికి చెందిన సీఎంసీ స్థల పరిరక్షణ కోసం కృషి చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్యను అఖిల పక్షాల నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి కోరారు. దరి మైనింగ్ కంపెనీ (సీఎంసీ) గ్రామకంఠం భూమిని, కొందరు కబ్జా చేయాలని చూస్తున్నారని, ఆ స్థలం గ్రామానికే దక్కేలా కృషి చేయాలని వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు మూల మధు కర్ రెడ్డి, గౌని ఐలయ్య, ఎం జగ్గన్న, మండ రాజన్న, కంబాల ముసలయ్య, సారిక శ్రీనివాస్, నందగిరి వెంకటేశ్వర్లు, నామ బాబురావు, గంగుల సత్యానా రాయణ, ఎం వీరారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మారు కొడుకు మృతి

తట్టుకోలేక మారు తల్లి గుండెపోటుతో దుర్మరణం

మంద రవి జ్యోతి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 23 : అనారోగ్యంతో మారుకొడుకు మృతి చెందాడు. ఆ విషాదాన్ని తట్టుకోలేక మారుతల్లి గుండెపోటుతో మృతి చెందిన ఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకున్నది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని శనిగపురం గ్రామానికి చెందిన మంద వెంకన్నకు స్వరూప, జ్యోతి ఇద్దరు భార్యలు ఉన్నారు. స్వరూపకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు కాగ, జ్యోతికి ఒక కుమారుడు, కుమార్తెతో ఖమ్మంలో ఉంటున్నారు. పది సంవత్సరాల క్రితం స్వరూప మృతి చెందింది. భర్త వెంకన్న సైతం రెండు సంవత్సరాల క్రితం మృతి చెందాడు. స్వరూప కుమారుడు మంద రవి (35) జులాయిగా తిరుగున్నాడని అతడి భార్య స్వప్న ఆరు నెలల క్రితం తన పుట్టిల్లు ఆలేరుకు వెళ్లింది. పది రోజులుగా రవి జ్వరంతో బాధపడుతున్నాడు. తనను ఎవరూ పట్టించుకోకపోవడం వల్ల మానసిక వేదనతో రవి గురువారం మృతి చెందాడు. దీనస్థితిలో మృతి చెందిన కొడుకు మృతదేహాన్ని చూసి జ్యోతి (50) ఒక్కసారిగా కుప్పకూలి గుండె పోటుతో అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో గ్రామంలో విషాద ఛాయలు కమ్ముకున్నాయి.

తల కొరివి పెట్టిన నాలుగు సంవత్సరాల కుమారుడు

మంద రవి–స్వప్నలకు నాలుగు సంవత్సరాల కుమారుడు నవనీత్ ఉన్నాడు. నవనీత్ తండ్రి మృత దేహం వద్ద కుండ పట్టుకుని చుట్టు తిరుగూ చితికి మంట అంటించడాన్ని చూ సి స్థానికులు, కుటుంబ సభ్యులు ఒక్కసారిగా బోరున విలపించారు.

సమావేశాలను జయప్రదం చేయాలి

యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు

మరిపెడ ఆగస్టు 23 : ఈ నెల 27,28న సిద్ధిపేటలో నిర్వహించే యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర సహా య కార్యదర్శి వీరబాబు తెలి పారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యా రంగంలోని సమస్యలు, పలు అంశాలపై చర్చ ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కరిష్మా, నందిని, ఉమ, శ్రావణి, ప్రియాంక, స్వాతి, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

వృద్ధుడి అదృశ్యం

సత్యం (ఫైల్)

కురవి, ఆగ స్టు 23: మండ లంలోని తట్టు పల్లి గ్రామానికి చెందిన కుదురు పాక సత్యం (70) ఆరు రో జులుగా కనిపించకుండాపోయా డు. సత్యంకు ముగ్గురు కుమా రులు, భార్య ఉన్నారు. ఇంట్లో తగాదాలతో ఇల్లు వదిలి వెళ్లిపో యాడు. శుక్రవారం పోలీస్‌స్టేష న్‌లో కుమారుడు వీరన్న ఫిర్యాదు చేసినట్లు ఎస్సై సతీశ్ తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలం మహబూబాబాద్ మున్సిపాలిటీ శ్రీమతి కొత్త స్వాతి భర్త: ప్రవీణ్ , నివాసం: గ్రామము మహబూబాబాద్ మండలం మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచి వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 5910/2024 తేదీ: 30/05/2024, మహబూబాబాద్ సబ్‌రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ సమ్మతిని తెలియిస్తున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలంచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెని వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు. షెడ్యూల్ ఆస్తి: మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంటి నెం.1-7-21/10/17/F, లోని RCC కప్పు నిర్మిత గృహ విస్తీర్ణం:201.00 చ॥గ॥,168.06 చ॥మీ దానికి హద్దులు: తూర్పు:నందిపాటి శ్రీనివాస్ గారి గృహము, పడమర: 30ఫీట్ల వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: 18ఫీట్ల వెడల్పు గల మున్సిపాలిటీ రోడ్డు, దక్షిణం: ఎన్. చంద్రయ్య గారి గృహము.

తేది:23/08/2024

ఇట్లు: సం/- **బి.ఆనంద్ కుమార్,** అడ్వకేట్
మహబూబాబాద్, సెల్: 9440241819.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్**-2 వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొని **ఊడుగుల మనక, W/o : వేంకన్న, వయస్సు** : 36 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : చిలుకోయ్యలపాడు, మన్నెగూడెం, డోర్నకల్ (సీరోల్) మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనగూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాక్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : గ్రామ పంచాయితీ చిలుకోయ్యలపాడు (మన్నెగూడెం), మండలం, మండల పరిషత్తు, డోర్నకల్ (సీరోల్), జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్ మరియు జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్టార్ మహబూబాబాద్ వారి పరిధిలో గల చిలుకోయ్యలపాడు (మన్నెగూడెం) గ్రామములో గ్రామ పంచాయితి డోర్ నెం. 3-60 (Assessment No. 343)గ గల M.Tiles కప్పు గల గృహ నిర్మిత విస్తీర్ణం. 488.75 చ॥ఫీట్లు గృహముతో సహా స్థల వైశాల్యం. 228.00 చ॥గ॥లు, సమము 190.63 చ॥మీ॥లు, Location : Chilukkoyalapadu (Mannegudem), **దాక్యుమెంట్ నెం. 8780/2024** గల ఆస్తికి హద్దులు : **తూర్పు** : గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : ఊడుగుల రాములు గారి గృహము, **ఉత్తరం** : ఊడుగుల వెంకటేశ్వర్లు గారి గృహము, **దక్షిణం** : ఊడుగుల కృష్ణమూర్తి గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

GNNS - KRISHI VIGYAN KENDRA
JAMMIKUNTA, Dist: KARIMNAGAR (Telangana State)-505122.

Applications are invited to the Vacant Post (1) - **STENOGRAPHER (Grade-III)** under Scheme of Krishi Vigyan Kendra, Jammikunta Dist Karimnagar (NGO) and Position **Co-terminus with the scheme.** For Full details please visit our Website www.kvkkarimnagar.org or sent e- mail to kvkkarimnagar@gmail.com.

Last date of receipt of Applications within 10 days from the date of Advertisement

Sd/- **P. Vijay Gopal Reddy,** General Secretary
GNNS-Krishi Vigyan Kendra, Jammikunta, Dist: Karimnagar (TS)

గిరిజన సంక్షేమ శాఖ అధికారిని సస్పెండ్ చేయాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 23: గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేశ్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిని పెట్టుకుని తన ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. కార్యాలయంలో కొంత మందికి బదిలీ అయినా వారిని రిలీవ్ చేయకుండా వారితో అక్రమాలకు పాల్పడుతున్నాడన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగితో జిల్లా లోని పలు పాఠశాలల్లోని వార్డెన్ల పైన పెత్తనం చేయిస్తున్నాడని వెంటనే అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భీమా నాయక్, హతిరాం, మంగీలాల్, చక్రవర్తి, సాయి తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతుకు తీవ్రగాయాలు

గూడూరు, ఆగస్టు 23: విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంతో రైతుకు విద్యుత్‌షాక్ తగిలి గాయాలైన ఘటన మండలంలోని సీతానగరం గ్రామ శివారులో చోటుచే సుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సీతానగరం గ్రామ పరిధి రాళ్ల వాగు దస్రూతండాకు చెందిన రైతు గుగులోత్ బిక్కు గ్రామ శివారు రెడ్డిపల్లిలో వ్యవసాయ పొలాన్ని కౌలుకు వ్యవసాయం చేసుకుంటున్నాడు. బావి వద్ద ఉన్న మోటర్‌కు విద్యుత్ సరఫరా రాకపోవడంతో ఆ ప్రాంత లైన్‌మెన్‌కు చెప్పాడు. దీంతో లైన్‌మెన్ ఎల్సీ తీసుకుని విద్యుత్ సరఫరా నిలిపివేసి రైతును స్తంభం ఎక్కి విద్యుత్ సరిచేసుకోమని చెప్పాడు. బిక్కు పోల్ పైన వైరును సరిచేస్తుండగా విద్యుత్ సరఫరా జరిగి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. బంధువులు వెంటనే బిక్కును వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయంపై భూపతిపేటలో ఉన్న సబ్‌స్టేషన్ వద్ద గ్రామస్తులు ఆందోళన చేశారు.

ఒకరిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

డోర్నకల్, ఆగస్టు 23 : మండలానికి చెందిన ఒకరిపై డోర్నకల్ పోలీసు స్టేష న్‌లో గురువారం రాత్రి ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది. సీఐ భూక్యా రాజేశ్ తెలి పిన వివరాలు ప్రకారం...తోడేళ్లగూడెం గ్రామానికి చెందిన బీ శంకరయ్య అదే గ్రామానికి చెందిన సిరాజ్ కిరాణం షాపునకు తన మనమరాలిని వస్తువులు తీసు కురావడానికి పంపాడు. శంకరయ్య మనమరాలు రూ. 22 విలువ గల కిరాణ వస్తువులు తీసుకొని ఇంటికి రాగా, తాత శంకరయ్య ఆ వస్తువులు కాదని, వాపస్ ఇవ్వడానికి వెళ్లాడు. ఈ విషయంపై శంకరయ్య, సిరాజ్ మధ్య గొడవ జరిగింది. శంకరయ్యను కులం పేరుతో దూషించాడని పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. బాధి తుడు శంకరయ్య ఫిర్యాదుతో సిరాజ్‌పై కేసు నమోదు చేశారు.

పాత సెల్‌ఫోన్లు కొనుగోలు చేయవద్దు

కేసముద్రం, ఆగస్టు 23 : అపరిచితుల నుంచి సెల్ ఫోన్ కొనుగోలు చేసి నష్ట పోవద్దని ఎస్సై మురళీధర్‌రాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫోన్ కొనుగోలు చేసిన వారికి, అమ్మిన వారికి సమస్యలు ఎదురవుతాయన్నారు. ఫోన్ కొనుగోలు చేసినప్పుడు దానిపై ఉన్న ఐఎంఈఐ నంబర్ నమోదు చేయబడు తుందన్నారు. ఫోన్ పాత బడిందని ఇతరులకు విక్రయిస్తే ఆ వ్యక్తి సైబర్ నేరా లకు పాల్పడితే దర్యాప్తు సంస్థలు ఆ ఫోన్ కొనుగోలు చేసిన వ్యక్తినే విచారిస్తా రని తెలిపారు. పాత ఫోన్‌లను కొనుగోలు చేయవద్దని సూచించారు.

ఉపాధ్యాయులకు అండగా పీఆర్‌టీయూ

కేసముద్రం, ఆగస్టు 23 : హక్కులను సాధించుకోవడంలో ప్రతి ఉపాధ్యాయు డికి పీఆర్‌టీయూ అండగా ఉంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సంక బద్రీ నారాయణ అన్నారు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. 317 జీవో ద్వారా నష్టపోయిన ప్రతి ఉపాధ్యాయుడికి అండగా నిలిచి స్థానికంగా సొంత జిల్లాలకు బదిలీ చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు బీరం జనార్దన్‌రెడ్డి, సభ్యులు గోపాల శ్రీధర్, రాపోలు యాకయ్య, భాస్కర్‌రెడ్డి, భాస్కర్, రఫీ, హరికృష్ణ, రవి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కేజీబీవీలో వైద్య శిబిరం

డోర్నకల్, ఆగస్టు 23 : మున్సిపాలిటీ పరిధిలోని రాజు తండా కేజీబీవీలో శుక్ర వారం పీహెచ్‌సీ వైద్యులు వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించా లని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ కనకదుర్గ, సీహెచ్‌వో వీరబాబు, సూప ర్‌వైజర్ ప్రమీల, ఏఎన్ఎం సువర్ణ, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

లోన్ నంబర్‌తో రుణమాఫీ చేయాలి

సీపీఎం జిల్లా నాయకుడు యాకూబ్‌రెడ్డి

కేసముద్రం, ఆగస్టు 23 : రైతుకు బ్యాంక్‌లో ఉన్న లోన్‌నంబర్ ఆధారంగా రుణమాఫీ చేస్తే ప్రతి రైతుకు లబ్ధి చేకూరుతుందని సీపీఎం జిల్లా నాయకుడు బొబ్బాల యాకూబ్‌రెడ్డి అన్నారు. అర్హులైన రైతులందరికి రుణమాఫీ అమలు చేయాలని కోరుతూ శుక్రవారం వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందించి మాట్లాడారు. రేషన్ కార్డులకు దరఖాస్తులు తీసుకున్న ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండానే రుణమాఫీ అమలు చేయడం వల్ల సగం మంది రైతులకు రుణమాఫీ వర్తించడం లేదన్నారు. బ్యాంక్‌లో ఆధార్ నంబర్, పేరు తప్పు పడడం, ఆధార్ అనుసంధానం కాకపోవడం, రేషన్ కార్డు లేకపోవడం వంటి వాటిని పరిష్కరించకుండానే ప్రభుత్వం హడావుడిగా సగం మంది రైతులకు రుణ మాఫీ ఇచ్చి చేతులు దులుపుకుంటుందని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా అర్హులైన రైతులందరికీ లోన్ ఖాతా నంబర్ ఆధారంగా మాఫీ చేయాలని కోరారు. ఆయన వెంట రైతు బోడ రాజేందర్ తదితరులు ఉన్నారు.

ఏవో వెంకన్నకు వినతి పత్రం అందిస్తున్న యాకూబ్‌రెడ్డి

మహిళల భద్రతపై అవగాహన సదస్సు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ శ్రీనివాస్

కురవి, ఆగస్టు 23 : అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో మండలంలోని బల పాల జడ్పీహెచ్ఎస్ ఆవరణలో శుక్రవారం జిల్లా షీ టీం మహిళల భద్రత, సైబర్ క్రైమ్, ట్రాఫికింగ్, మత్తు పదార్థాలతో అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడారు. విద్యా ర్థులందరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులతో ఫోన్, వాట్సాప్ కాల్ మాట్లాడవద్దని, తెలియని లింకులను ఓపెన్ చేయవద్దని వివరించారు. ఆపద అని పిస్తే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయా లని సూచించారు. మహిళలు ఆపద సమ యంలో డయల్100, షీ టీమ్ నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. మహిళలు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చి నప్పుడు టీ–సేఫ్ యాప్(ట్రావెల్ సేఫ్)ను ఉపయోగించుకోవాలన్నారు. చిన్న పిల్లలకు గుడ్, బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పిం చాలన్నారు. అవసరమైన ఆత్మ రక్షణ విద్యను నేర్చుకోవాలన్నారు. షీ టీమ్ వాట్సాప్ నంబర్లు 8712656935, 7901142009 ను సేవ్ చేసుకుని సమస్య తెలియజేస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్ర మంలో ఎస్సై సతీశ్, షీ టీం ఎస్సై సునంద, హెచ్ఎంలు నరసింహారెడ్డి, సునీత, షీ టీం సిబ్బంది ఏఎస్సై ఆనందం, డబ్ల్యూపీసీ పార్వతి, సైబర్ క్రైమ్ పీసీ రమేశ్, భరోసా స్టాఫ్ సాహితి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

గార్ల, ఆగస్టు 23 : బుడగ జంగాల కుల స్తుల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని ముల్క నూర్‌లోని సమస్యలు పరిష్కరించాలని సీపీఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు.

బహుమతులు అందజేస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

విద్యార్థులు శాస్త్రీయతను అలవర్చుకోవాలి

తొర్రూరు, ఆగస్టు 23 : విద్యార్థులు శాస్త్రీయతను అలవర్చుకోవా లని, బాగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని హెచ్ఎం లక్ష్మీనారాయణ సూచించారు. డివిజన్ కేంద్రంలోని జడ్పీ పాఠశా లలో శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుకు క్విజ్ పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచ దేశాల కంటే ముందుందన్నారు. క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు చంద్ర మౌళి, వందన, జ్యోతి, యాకస్వామి, రేణుకాదేవి, శ్రీనివాస్, జావిద్ పాషా, వీరేశం, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే పట్టణ కేంద్రంలోని వికాస్ హైస్కూల్‌లో అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించా రు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజే శారు. పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేశ్, హెచ్ఎం వేణుమా ధవ్, నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాంకేతిక విద్యపై దృష్టి సారించాలి

పెద్దవంగర : విద్యార్థులు సాంకేతిక విద్యపై దృష్టిసారించాలని హెచ్ఎం బీ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్ర మాన్ని నిర్వహించి మాట్లాడారు. సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు రాకెట్ నమూనాను తయారు చేసి ప్రదర్శించారు. స్పేస్ సైన్స్ శీర్షిక పైన పోస్టర్ మేకింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహు మతుల అందిచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, కరుణ, రాజలింగం, సదయ్య, తఖీపాషా, అంజయ్య, గౌరీ శంకర్, రమేశ్, సత్యం, సారయ్య, కరుణాకర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్లకు సెలవులు

కేసముద్రం/మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 23 : కేసముద్రం వ్యవసాయ మార్కె ట్‌కు 3 రోజుల పాటు సెలవులు ప్రకటించి నట్లు మార్కెట్ కార్యదర్శి అమర లింగేశ్వర రావు శుక్రవారం ఒక్క ప్రకటనలో తెలిపా రు. ఈ నెల 24 శని, 25న ఆదివారాలు సాధారణ సెలువులు కాగా, 26న సోమ వారం శ్రీకృష్ణాష్టమి సందర్భంగా సెలవు ప్రకటించినట్లు తెలిపారు. రైతులు ఈ విష యాన్ని గమనించాలని, తిరిగి 27న మార్కెట్ ప్రారంభమవుతుందని తెలిపారు. అలాగే మహబూబాబాద్‌లో వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజులు సెలవులు ప్రక టించినట్లు మార్కెట్ కార్యదర్శి షంషీర్ ఒక ప్రకటనలో తెలిపారు. 24న శనివారం వారంతపు సెలవు, 25న ఆదివారం, 26న శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకుని మార్కెట్‌కు సెలవులున్నట్లు వెల్లడించారు. రైతులు సరు కులను 27వ తేదీన మార్కెట్‌కు తీసుకురావాలని తెలిపారు.

బేస్‌లైన్ టెస్టు నిర్వహించాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 23 : ప్రభుత్వ పాఠశాలలో వెంటనే బేస్‌లైన్ టెస్టు లను నిర్వహించాలని పర్వతగిరి పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం మందుల శ్రీరాములు అన్నారు. శుక్రవారం కాంప్లెక్స్ పరిధిలోని అయోధ్య, ముడుపుగల్, మల్యా